RNI NO:TELTEL/2022/81794

# వాస్తవ తెలంగాణ

తెలుగు దినపత్రిక...

VASTHAVA TELANGANA NEWS PAPER




ఆంధ్రప్రదేశ్ - తెలంగాణ సంపుటి : 11 సంచిక : 263 పేజీలు : 5 వెల: రూ : 2 శుక్రవారం ,9 - ఫిబ్రవరి 2024

## అక్రమ ఇసుక రవాణాపై

# సీఎం రేవంత్ ఆగ్రహం



రాష్ట్రంలో ఇసుక అమ్మకాలకు కొత్త పాలసీని తయారు చేయాలని ముఖ్యమంత్రి ఏ.రేవంత్ రెడ్డి నిర్ణయం తీసుకున్నారు. ప్రభుత్వానికి ఆదాయం సమకూర్చటంతో పాటు ప్రజల అవసరాలకు అనుగుణంగా ఉండే విధివిధానాలుండే కొత్త పాలసీ రూపొందించాలని అధికారులకు సూచించారు. ఏపీ, తమిళనాడు, కర్ణాటక తదితర రాష్ట్రాలు అనుసరిస్తున్న విధానాలను అధ్యయనం చేయాలని చెప్పారు.ఇప్పుడు రాష్ట్రంలో అమల్లో ఉన్న ఇసుక పాలసీ అవినీతి దందాగా మారిందని ముఖ్యమంత్రి అన్నారు. అన్ని స్థాయిల్లో అక్రమాలు జరుగుతున్నాయని సీఎం అధికారులను అప్రమత్తం చేశారు. నిబంధనలు ఉల్లంఘించి జరుగుతున్న ఇసుక క్వారీయింగ్, అక్రమ ఇసుక రవాణాను వెంటనే అరికట్టాలని ముఖ్యమంత్రి హెచ్చరించారు. 48 గంటల్లో అన్ని స్థాయిల్లో అధికారులు తమ పద్ధతి మార్చుకోవాలని డెడ్‌లైన్ విధించారు. రెండు రోజుల తర్వాత విజిలెన్స్, ఏసీబీ విభాగాలను రంగంలోకి దింపాలని అధికారులను ఆదేశించారు. అన్ని జిల్లాల్లో వెంటనే తనిఖీలు చేపట్టాలని, బాధ్యులైన ఏ ఒక్కరినీ వదిలిపెట్టవద్దని సీఎం హెచ్చరించారు.అన్ని రూట్లలో ఉన్న టోల్ గేట్ల వద్ద నమోదైన డేటా ఆధారంగా ఇసుక లారీల అక్రమ రవాణా మొత్తం బయటకు తీయాలని అధికారులను ఆదేశించారు. ఇప్పుడున్న ఇసుక రీచ్లు, డంప్‌లన్నీ తనిఖీలు చేయాలని, తప్పులుంటే జరిమానాలు వేస్తే సరిపోదని, అంతకు మించి కఠిన చర్యలు తీసుకోవాలని అన్నారు. ఇసుక రీచ్‌లన్నింటా సీసీ కెమెరాలున్నాయని అధికారులు ఇచ్చిన సమాధానంపై సీఎం ఆగ్రహం వ్యక్తం చేశారు. గత ఏడాది మార్చి ఒకటో తేదీన కరీంనగర్ జిల్లా జమ్మికుంట పాదయాత్రకు వెళ్లినప్పుడు మానేరు వాగులో తనుగుల ఇసుక క్వారీకి వెళ్లిన సందర్భాన్ని గుర్తు చేసి.. అక్కడ సీసీ కెమెరాలు లేవని అన్నారు.ఈనెల 3వ తేదీన రవాణా విభాగంతో నిజామాబాద్, వరంగల్ రూట్లలో ఆకస్మిక తనిఖీలు చేయించినట్లు ముఖ్యమంత్రి చెప్పారు. 83 ఇసుక లారీలను తనిఖీ చేస్తే.. 22 లారీలకు అనుమతి లేదని గుర్తించారు. ఒకే పర్మిట్, ఒకటే నెంబర్తో నాలుగైదు లారీలు ఇసుక రవాణా చేస్తున్నట్లు బయటపడిందని అన్నారు. ఈ లెక్కన 25 శాతం అక్రమంగా ఇసుక తరలిపోతుందని సీఎం అంచనాగా చెప్పారు. టీఎస్ఎండీసీ కేంద్రంగా జరుగుతున్న అక్రమాలను అరికట్టి, గనులు, భూగర్భ వనరుల విభాగాన్ని సమూలంగా ప్రక్షాళన చేయాల్సిన అవసరముందని సీఎం అన్నారు.గురువారం సచివాలయంలో గనులు, భూగర్భ వనరుల శాఖ అధికారులతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమీక్ష సమావేశం నిర్వహించారు. మంత్రులు పొన్నం ప్రభాకర్, తుమ్మల నాగేశ్వరరావు, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారితో పాటు అధికారులు ఈ సమావేశంలో పాల్గొన్నారు.

# హాట్ సీటుగా 'అనకాపల్లి'..



అనకాపల్లి.. ఏపీలోనే ప్రత్యేకమైన పార్లమెంట్ సెగ్మెంట్ ఇది. ఇక్కడ సీట్ల రాజకీయం ఈసారి ఆసక్తిగా మారింది. ఈ సీటుపై నాగబాబు కన్నేయడంతో.. ఇక్కడ టీడీపీ పోటీ చేస్తుందా.. లేక జనసేన బరిలోకి దిగుతుందా? అనేది సస్పెన్స్‌గా మారింది. అనకాపల్లి పార్లమెంట్ నుంచి పోటీ చేయనున్నట్లు తెరపైకి నాగ బాబు పేరు వచ్చింది. ఇప్పటికే ఆ సీట్ కోసం టీడీపీలో అంతర్యుద్ధం కొనసాగుతోంది. మధ్యే మార్గంగా జనసేనలో చేరిన కొణతాల రామకృష్ణకు కేటాయిస్తారంటూ ప్రచారం సాగింది. అయితే ఇలాంటి తరుణంలో వీరందరూ కాదని నాగబాబు పార్లమెంట్ అభ్యర్థిగా పోటీలో నిలువనున్నట్లు తెలుస్తోంది. ఈ వార్తలు నిజం అనేలా వరుసగా నాగబాబు అనకాపల్లిలో పర్యటనలు చేస్తున్నారు. పోటీ చేస్తే ఫలితం ఎలా ఉంటుందన్న దానిపై ఇప్పటికే కసరత్తు చేసిట్లు సమాచారం. ఫిబ్రవరి 8న పెందుర్తి, ఎలమంచిలి లో నాగబాబు పర్యటంచనున్నారు. మరోవైపు వైసీపీ అభ్యర్థి ఖరారు కాకపోవడంపైనా పలు ఊహాగానాలు వినిపిస్తున్నాయి. అనకాపల్లి టీడీపీ ఎంపీ టికెట్ కోసం బైర దిలీప్, దాడి వీరభద్రరావు సహా చాలామందే క్యూలో ఉన్నారు. వాళ్లెవరూ కాదు మా అబ్బాయి విజయ్‌కే టికెట్ ఇవ్వాలంటూ పట్టుబట్టారు చింతకాయల అయ్యన్నపాత్రుడు. ఇటీవల మాడుగులలో రా కదలిరా సభ సందర్భంగా బహిరంగంగానే చంద్రబాబు ముందు వినతిపత్రం ఉంచారు అయ్యన్న. టికెట్ తమకే వస్తుందని టీడీపీలోని ముఖ్య నేతలంతా లెక్కలు వేసుకుంటున్నారు. అయితే అనకాపల్లి ఏంపీ స్థానంలో అసలు టీడీపీ పోటీ చేస్తుందా అనేదే అనుమానంగా మారింది.జనసేన కీలక నేత నాగబాబు ఈ సీటుపై కన్నేయడంతో.. పొత్తులో భాగంగా జనసేనకు ఈ సీటు దక్కుతుందనే ప్రచారం జరుగుతోంది. 2019లో నర్సాపురం ఎంపీగా పోటీ చేసి ఓడిపోయిన నాగబాబు.. ఈ సారి అనకాపల్లి నుంచి పోటీ చేసే ఆలోచనలో ఉన్నట్టు తెలుస్తోంది. ఉమ్మడి విశాఖ జిల్లాలో పర్యటించిన నాగబాబు.. పాయకరావుపేటలో జనసేన నేతలతో సమావేశమయ్యారు. ఈ పర్యటనలో టీడీపీ నుంచి టికెట్ ఆశిస్తున్న చింతకాయల విజయ్ సైతం నాగబాబును కలిశారు. దీంతో ఇక్కడ టీడీపీ బరిలో ఉంటుందా.. లేదంటే ఈసారికి జనసేనకే సీటు కేటాయిస్తుందా అనేది సస్పెన్స్‌గా మారింది. ఇక అనకాపల్లి విషయంలో వైసీపీ కూడా కాస్త కన్ఫ్యూజన్‌లోనే ఉంది. ప్రస్తుత ఎంపీ బీశెట్టి సత్యవతినే కొనసాగించాలా లేక మార్చాలా అనే ఆలోచనలో ఉంది అధికార పార్టీ. జనసేన నుంచి నాగబాబు పోటీచేస్తే.. కౌంటర్‌గా మంత్రి అమర్‌నాథ్‌ను గానీ.. మరెవరినైనా బలమైన అభ్యర్థిని గానీ బరిలో దింపాలనే ఆలోచన చేస్తోంది వైసీపీ అధిష్టానం. ఏది ఏమైనా టీడీపీ %--% జనసేన అభ్యర్థి ఖరారయ్యాకే.. తమ అభ్యర్థిని ఎంపిక చేసే ఆలోచనలో వైసీపీ ఉన్నట్టు తెలుస్తోంది.సరాసరిన 13 లక్షల 50 వేల మంది ఓటర్లు ఉన్న ఈ లోక్ సభ నియోజకవర్గంలో.. కాపు, గవర సామాజికవర్గాలతో పాటు వెలమలది కీలక ఓటు బ్యాంకు. మొత్తం ఓటర్లలో 70 శాతం ఈ మూడు సామాజికవర్గాల వాళ్లే ఉంటారు. అందుకే, అనకాపల్లి ఎంపీగా ఈ మూడు కమ్యూనిటీల నేతలే అవకాశాలు దక్కించుకుంటూ వస్తున్నారు. ఈ మూడు సామాజికవర్గాలు బలమైనవి కావడంతో.. ఇక్కడ క్యాస్ట్ ఈక్వేషన్‌ను చాలా జాగ్రత్తగా అప్లై చేస్తుంటాయి రాజకీయ పార్టీలు. మరి ఈ ఈక్వేషన్లలో భాగంగా ప్రధాన పార్టీల నుంచి ఎవరికి టికెట్లు దక్కబోతున్నాయనేది ఆసక్తికర అంశం.

# ఘనంగా సత్య సాయి గ్రూప్ ఆఫ్ స్కూల్స్ 5 వ ఆగమ్మ మెమోరియల్ స్పోర్ట్స్ మీట్ -2024

**-ముఖ్యఅతిథిగా ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి పాల్గొని స్పోర్ట్స్ మీట్ ప్రారంభించారు**

రామంతపూర్, ఫిబ్రవరి 8 ( వాస్తవ తెలంగాణ ):జవహర్ లాల్ నెహ్రూ గవర్నమెంట్ పాలిటెక్నిక్ కాలేజ్ గ్రౌండ్స్ రామంతపూర్ లో నిర్వహించిన సత్యసాయి గ్రూప్ ఆఫ్ స్కూల్స్ ఐదవ ఆగమ్మ మెమోరియల్ స్పోర్ట్స్ మీట్ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఉప్పల్ నియోజకవర్గం ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి , తెలంగాణ రాష్ట్ర బిఆర్ఎస్ సీనియర్ నాయకులు రాగిడి లక్ష్మారెడ్డి లు హాజరైనారు. సత్య సాయి గ్రూప్ ఆఫ్ స్కూల్స్ చైర్మన్ గడ్డం సాయికిరణ్ ఏర్పాటుచేసిన స్పోర్ట్స్ మీట్ ను జ్యోతి ప్రజ్వలన చేసి ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ప్రారంభించారు. అనంతరం చైర్మన్ గడ్డం సాయి కిరణ్ ఉప్పల్ ఎమ్మెల్యే , రాగిడి లక్ష్మారెడ్డి లను ఘనంగా





సత్కరించడం జరిగింది. ఈ సందర్భంగా ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి , తెలంగాణ రాష్ట్ర బిఆర్ఎస్ సీనియర్ నాయకులు రాగిడి లక్ష్మారెడ్డి లు మాట్లాడుతూ గత 20 సంవత్సరాలుగా విద్యారంగంలో రాణిస్తూ ఎంతోమంది పేద విద్యార్థులకు బంగారు భవిష్యత్తును ప్రసాదించిన చైర్మన్ గడ్డం సాయికిరణ్ ని వారు అభినందించడం జరిగింది. అంచలంచెలుగా ఎదుగుతూ సత్య సాయి గ్రూప్ ఆఫ్ స్కూల్స్ ని ఏర్పాటు చేసి విద్యార్థులకు బంగారు బాట వేస్తున్న స్కూల్ యాజమాన్యంని అభినందించవలసిన విషయమని అలాగే విద్యార్థులు




చదువుతోపాటు క్రీడా రంగాల్లో కూడా రాణించాలని వారు తెలియజేశారు. ఈకార్యక్రమంలో ఈ కార్యక్రమం లో బిఆర్ఎస్ నాయకులు గంధం నాగేశ్వరావు, పసుల ప్రభాకర్ రెడ్డి,డాక్టర్ చారి,కాలేరు జై నవీన్,సోమనారాయణ రెడ్డి, సూరం శంకర్,బోసాని పవన్,ప్రశాంత్ ,శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# సంగారెడ్డి టికెట్ల కేటాయింపుపై బిజెపి అభిప్రాయ సేకరణ

సంగారెడ్డి వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి మాణిక్యం :ముందొచ్చే ఎన్నికల్లో లోకసభ ఎన్నికల్లో ఎవరికి టికెట్ ఇవ్వాలని విషయంపై బిజెపి రాష్ట్ర నాయకత్వం అభిప్రాయ సేకరణ చేస్తుంది మెదక్ జయరాబాద్ ఎంపీ టికెట్లు ఆశిస్తున్న వారిపై స్థానిక నాయకుల అభిప్రాయాలను తెలుసుకుంటున్నారు. పార్టీ రాష్ట్ర కోశాధికారి శాంత కుమార్, కార్యదర్శి మాధవి కంది సమీపంలోని జిల్లా కార్యాలయంలో పార్టీ మండలాల అధ్యక్షులు అసెంబ్లీ పార్లమెంటు నియోజకవర్గం. కన్వీనర్లు కో కన్వీనర్లతో మాట్లాడారు. పట్టు ఉన్నటువంటి ఈ అవకాశాన్ని బిజెపి పార్లమెంట్ టికెట్లను, చెయ్ జార్చుకోకుండా సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ప్రతి కార్యకర్త ముందుండి పని చేస్తే బిజెపి పార్టీ పటిష్టంగా ఉండి గెలుస్తుందని అభిప్రాయపడ్డారు.



# సంగారెడ్డి కార్మిక చట్టాల జోలికి వస్తే తగ్గేది లేదు



సంగారెడ్డి వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి టీ మాణిక్యం :కేంద్ర ప్రభుత్వం కార్మికుల జోలికి వస్తే ఊరుకునేది లేదని సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి యాదగిరి అన్నారు. సంగారెడ్డి పట్టణంలోని బాలాజీ నగర్ లో ఆటో యూనియన్ ఆధ్వర్యంలో గురువారం సంతకాల సేకరణ నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ ఈనెల 16వ తేదీన నిర్వహించే సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలని కోరారు కార్యక్రమంలో యూనియన్ నాయకులు మధు దుర్గయ్య విజయ్ అంబాజీ సురేష్ నర్సింహులు పాల్గొన్నారు ఆటో యూనియన్ నాయకులు. తమ ఆటోలు తీసుకొని సార్వత్రిక సమ్మెకు జయప్రదం చేయాలని కోరారు.

# ప్రేమ్ కుమార్ మృతి.. నివాళి అర్పించిన పరమేశ్వర్ రెడ్డి





కాప్రా, ఫిబ్రవరి 8 ( వాస్తవ తెలంగాణ ): కాప్రా డివిజన్ సాయి నగర్ కు చెందిన కాంగ్రెస్ నాయకులు ప్రేమ్ కుమార్ అకాల మరణం చెందారు. విషయం తెలుసుకున్న ఉప్పల్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి మందముల పరమేశ్వర్ రెడ్డి , కాప్రా డివిజన్ కార్పొరేటర్ స్వర్ణరాజ్ శివమణి ,అజీద్ ,విట్టల్ ,పవన్ ,శివ భౌతికకాయనికి నివాళి అర్పించారు. వారి కుటుంబానికి ధైర్యం చెప్పారు.ప్రేమ్ కుమార్ మృతి వారి కుటుంబాని కి తీరని లోటన్నారు. కాంగ్రెస్ పార్టీ కి ప్రేమ్ కుమార్ చేసిన సేవలను గుర్తు చేశారు.

# బెడిసి కొట్టిన అవిశ్వాస తీర్మానం ?

## పీర్జాదిగూడలో వీగిన అవిశ్వాసం...!




**క్యాంప్ రాజకీయాలకు తెరదింపిన కార్పొరేటర్లు...**
**-మాజీ ఎమ్మెల్యే కి చుక్కలు చూయించిన మేయర్ జక్క.....**
**-మాజీ ఎమ్మెల్యే వ్యవహార శైలితో పార్టీకి నష్టం వాటిల్లె ప్రమాద ఉందని ప్రజలలో అపోహ!**

మేడిపల్లి (వాస్తవ తెలంగాణ): పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ లో జరుగుతున్న అవిశ్వాస తీర్మానానికి తెర పడిందనే అనిపిస్తుంది. మాజీ ఎమ్మెల్యే మలిపెద్ది సుదీర్ రెడ్డి వెనకుండి ఎన్నితాయిలాలు ప్రకటించినా, భయభ్రాంతులకు గురిచేసే ప్రయత్నాలు చేసిన ప్రజాభిమానం ఉన్న నాయకుడికే మా మద్దతు అని మెజారిటీ కార్పొరేటర్లు అనుకుంటున్నట్లు సమాచారం అవిశ్వాసం పెట్టిన నిలువదని, వీగిపోతే మొదటికే మోసం వస్తుందని అనే భయంతో పెట్టకుండానే ఇప్పుడున్న మేయర్ జక్కా వెంకట్ రెడ్డి ని కొనసాగించాలని మెజారిటీ కార్పొరేటర్లు అభిప్రాయపడుతున్నట్లు ప్రజల్లో వినిపిస్తున్న మాట మాజీ ఎమ్మెల్యే నడిపిస్తున్న అవిశ్వాస డ్రామాలో సొంత పార్టీ మేయర్ పై కొంతమంది కార్పొరేటర్లు అవిశ్వాసానికి తెర లేపడంతో వీరంతా త్వరలోనే మాజీ ఎమ్మెల్యే అధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నారని ప్రజల్లో చర్చ జోరుగా నడుస్తుంది. ప్రస్తుతం జరుగుతున్న పరిణామాలను నిశితంగా గమనిస్తున్న పార్టీ క్యాడర్ రెండుగా విడిపోయి వారి అభిమాన నాయకులకు మద్దతుగా సామాజిక మాధ్యమాలలో పోస్టులు షేర్ చేస్తున్నారు. ప్రస్తుతం గెలిచిన కార్పొరేటర్లు ఒకవేళ పార్టీ మారితే రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో పోటీ చేసే అవకాశం తమకే లభించవచ్చు అని కొందరు నాయకులు ఇప్పటినుండే అందుకు తగినట్లుగా పావులు కదుపుతూ వ్యూహాలు రచిస్తున్నారు. సొంత పార్టీ ఎమ్మెల్యే మల్లారెడ్డిని కాదని కాంగ్రెస్ పార్టీలో మాజీ ఎమ్మెల్యే చెప్పినట్టు వింటే తమ డివిజన్ లో మరో వర్గం తయారయ్యే అవకాశం స్పష్టంగా కనబడడంతో ఎందుకు లేనిపోని తలనొప్పి తెచ్చుకోవాలని ఉద్దేశంతో కార్పొరేటర్లు భావిస్తున్నట్టు తెలియ వచ్చింది. గతంలో మేడ్చల్ మాజీ ఎమ్మెల్యే గా పనిచేసిన అనుభవంతో మొన్న జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో ఎలాగైనా మేడ్చల్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి తోటకూర జంగయ్య యాదవ్ ను గెలిపిస్తారనే విశ్వాసంతో ప్రచార బాధ్యతలు అప్పగిస్తే స్థానికంగా బీఆర్ఎస్ పార్టీ దాటికి తట్టుకోలేక, తనకున్న క్యాడర్ ను సమాయుత్తం చేయడంలో చతికిల పడటంతో తనకున్నరాజకీయ అనుభవం కాస్త బూడిదలో పోసిన పన్నీరు కావడంతో రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చినా స్థానికంగా ఓడిపోవడంతో తన పై ఆశలు పెట్టుకుని పార్టీలో చేరిన నాయకులు అందరూ ఆలోచనలో పడ్డారు. ప్రజలు ఎలాగు విస్వసించడం లేదు ఉన్న నాయకులు కూడా చేజారి పోతారనే భయంతో అవిశ్వాస డ్రామాలకు తెరలేపారని నాయకులు చర్చించుకుంటున్నారు. ఈ అవిశ్వాస డ్రామాతో ఎలాంటి ఉపయోగం లేకపోగా కాంగ్రెస్ పార్టీ క్యాడర్ నుండి సైతం వ్యతిరేకత మొదలైందని అవిశ్వాస డ్రామా చేస్తుండంతో ఇది సొంత ప్రయోజనాలకోసమే అంటూ ప్రజలు , కాంగ్రెస్ పార్టీ నాయకులు గుసగుసలాడుతున్నారు ఇదిలా ఉంటె ఒకవేళ అవిస్వాస బూచి చూపెడుతున్న కార్పోరేటర్లకు, నాయకులకు ఇప్పుడు ఏదైనా కమిట్మెంట్ ఇస్తే మళ్ళీ జరగబోయే మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ కోసం కష్టపడ్డ నాయకులకు, కార్యకర్తలకు టికెట్ రాకుండా మొండి చేయి చూపిస్తారనె భయంతో తమ గోడును అటు తోటకూర జంగయ్య కు పార్టీ అదిస్టానం దృష్టికి తీసుకేల్తున్నట్లు విశ్వసనీయ సమాచారం.

# మురికివాడల అభివృద్ధికి కృషి చేస్తున్న కార్పొరేటర్ బండారు శ్రీవాణి వెంకట్రావు





రామంతపూర్, ఫిబ్రవరి 8 (వాస్తవ తెలంగాణ ): మురికివాడల అభివృద్ధికి ప్రాధాన్యత ఇస్తూ గురువారం రామంతపూర్ డివిజన్ కార్పొరేటర్ బండారు శ్రీవాణి వెంకటరావు డివిజన్ పరిధిలోని నెహ్రూ నగర్ లో జిహెచ్ఎంసి ఇంజనీరింగ్ అధికారులతో కలిసి విస్తృతంగా పర్యటించి సమస్యలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ జిహెచ్ఎంసి మురికివాడల అభివృద్ధి ప్రాజెక్టులో భాగంగా నెహ్రూ నగర్ ను అధికారులు ఎంపిక చేసినట్లు పేర్కొన్నారు. దీంతో నెహ్రూ నగర్ లో అన్ని మౌలిక వసతులు కల్పించి ఏ సమస్యలు లేని ఆదర్శవంతమైన కాలనీగా తీర్చిదిద్దేందుకు చర్యలు చేపడుతున్నట్లు ఆమె వెల్లడించారు. ఈ కార్యక్రమంలో జిహెచ్ఎంసి ఈ. ఈ. నాగమణి ఏఈ. శ్వేత, శ్రీధర్ రెడ్డి , వర్క్ ఇన్స్పెక్టర్ మహేందర్, డివిజన్ బిజెపి అధ్యక్షుడు బండారు వెంకట్రావు, డివిజన్ ప్రధాన కార్యదర్శులు సంకూరి కుమార స్వామి, ఉలుగొండ నారాయణదాసు, తదితరులు పాల్గొన్నారు.

# కీసర పోలీస్ అధ్వర్యంలో అసాంఘిక, సైబర్ నేరాల పై అవగాహన కార్యక్రమం నిర్వహించినా కౌన్సిలర్ పంగా హరిబాబు.

కీసర మండల వాస్తవ తెలంగాణ న్యూస్ : మేడ్చల్ జిల్లా నాగారం మున్సిపాలిటీ లో 18, 19వ వర్డ్ లో కౌన్సిలర్ పంగా హరిబాబు అధ్వర్యంలో కీసర సర్కిల్ ఇన్స్పెక్టర్ సమక్షం లో అసాంఘిక,మరియు సైబర్ నేరాల పై మరియు యువత మత్తు పదార్థాలకూ వ్యసనాల బారినా పడకుండా తల్లితండ్రులు అలాగే కాలనీ లలో ఇలాంటి అవంచనియా సంఘటనలు తారసపడినా కాలనీ వాసులు సహకరించి పోలీస్ వారికీ సమాచారం అందించాలని కీసర సర్కిల్ ఇన్స్పెక్టర్ వెంకటయ్య తెలిపారు. యువత మత్తు పదార్థాలకూ దూరంగా ఉండి, సైబర్ నేరాల పై చుట్టూ ఉన్నవారిని అప్రమత్తం చేసి సమాజాన్ని సరైన మార్గంలో నడిపేందుకు యువత ముందుండాలని అలాగే యువతా చిన్నా వయస్సులో గాంజా, మత్తు పదార్థాలకు లోనవకుండ మంచి మీ భవిష్యత్తు కూ చదువు లో రాణించి సమాజం లో ఉన్నతమైన స్థితి లో ఉండాలనీ కౌన్సిలర్ పంగా హరిబాబు అన్నారు.కీసర పోలీస్ పరిధిలో క్షుణ్ణంగా పెట్రోలింగ్ వాహనాలలో ప్రతి కాలనీ లో కలియా తిరిగీ నిరంతరం పరియావెక్షిస్తూతున్నప్పటికి ఇంకా మరెక్కడైనా గంజా, సైబర్ నేరాలు మీకూ తారసపడితే మా దృష్టికి తెచ్చినా యెడల వాటి పై తక్షణ చర్యలూ తీసుకొంటామని కీసర సబ్ ఇన్స్పుక్టర్ నాగరాజు తెలిపారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ పంగా హరిబాబు, సూర్వి శ్రీనివాస్





గౌడ్, సర్కిల్ ఇన్స్పెక్టర్ వెంకటయ్య, ఏస్ ఐ నాగరాజు, నాగారం బీఅర్ఎస్ కార్యదర్శి నిమ్మల శ్రీనివాస్, వై యస్ ఆర్ టి పీ నాయకులు సోమయ్య యువకులు కాలనీ వాసులు పాల్గొన్నారు.

# ఘనంగా శ్రీ సోమేశ్వర స్వామి మాస కళ్యాణం

పాలకుర్తి,ఫిబ్రవరి 8(వాస్తవ తెలంగాణ):శ్రీ సోమేశ్వర లక్ష్మీనరసింహస్వామి దేవాలయంలో గురువారం చండిక అమ్మవారిపహెలయంలో చండికాసమేతహెశ్రీ సోమేశ్వర స్వామి వారికి మాస కళ్యాణం వైభవంగా నిర్వహించారు. మేళతాళాలు, అర్చకుల వేద మంత్రోచ్ఛారణలపహెుధ్య మహా వైభవోపేతంగా జరిగింది. ఈ కల్యాణోత్సవంలో భక్తులు పాల్గొని కనులారా తిలకించి తరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఈవో భాగం లక్ష్మీ ప్రసన్న, అర్చకులు, సిబ్బంది, భక్తులు పాల్గొన్నారు



## ఎల్ హెచ్ పి ఎస్ నాయకులను అరెస్టు చేసిన కొడకండ్ల పోలీసులు

కొడకండ్ల (వాస్తవ తెలంగాణ ) ఫిబ్రవరి. 8 జనగామ జిల్లా కొడకండ్ల మండల కేంద్రంలో ఎస్సై శ్రవణ్ కుమార్ ,వారి సిబ్బందిలతో కలిసి అరెస్టు చేశారు, గురువారం నాడు హైదరాబాద్ సోమాజిగూడ ప్రెస్ క్లబ్లో లంబాడి హక్కుల పోరాట సమితి రాష్ట్ర సమావేశానికి బయలుదేరుతున్న సందర్భంగా అరెస్టు చేయడం జరిగింది,ఈ అరెస్టులో,లంబాడి హక్కుల పోరాట సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి భూక్య శ్రీను నాయక్ ,జనగామ జిల్లా అధ్యక్షుడు గుగులోత్ వీరేష్ నాయక్ ,జిల్లా ఉపాధ్యక్షుడు జాటోత్ రాహుల్ నాయక్, జిల్లా ప్రధాన కార్యదర్శి గుగులోతు నరసింహ నాయక్. పాలకుర్తి నియోజకవర్గం అధ్యక్షుడు జాటోత్ రాము నాయక్ ధరావత్ శ్రీనివాస్ నాయక్



తదితరులను అరెస్ట్ చేశారు

## హక్కుల సూర్యుడు జయ గోపాల్ మరణం తీరని లోటు

పాలకుర్తి,ఫిబ్రవరి 8 (వాస్తవ తెలంగాణ): మానవ హక్కుల కోసం తన జీవితకాలం శ్రమించిన మానవ హక్కుల కార్యకర్త నాస్తిక ఉద్యమకారుడు ప్రొఫెసర్ జయ గోపాల్ మరణం సమాజానికి తీరని లోటు అని భారత నాస్తిక సమాజం రాష్ట్ర నాయకుడు, బహుజన కులాల ఐక్యవేదిక వ్యవస్థాపక అధ్యక్షులు గుమ్మడి రాజుల సాంబయ్య అన్నారు.పాలకుర్తి మండల కేంద్రంలో ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ.. అంతర్జాతీయ స్థాయిలో మానవ హక్కుల కార్యకర్తలకు అండగా నిలిచారని, ప్రత్యామ్నాయ ప్రజా సంస్కృతిని నిర్మించేందుకు ఎంతో కృషి చేశారని ఆయన సేవలను కొనియాడారు. మూఢ విశ్వాసాలకు వ్యతిరేకంగా, శాస్త్రీయ భావజాలాన్ని ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లారని, సమాజాన్ని చైతన్యవంతం చేసేందుకు ఆయన వెల్లడించారు. 50 సంవత్సరాలకు పైగా నాస్తిక ఉద్యమాల్ని నిర్మాణం చేశారని, వివక్షత, అణిచివేతలపై అనగారిన జనాల కోసం తన జీవితాన్ని అంకితం చేశారని, త్యాగమయ్య జీవితం నేటి తరానికి ఆదర్శనీయమని తెలిపారు. ఆయన కోరుకున్న సమాజం కోసం అంకితభావంతో పనిచేయడమే, ఆయన ఆశయాలను ముందుకు తీసుకెళ్లడం ద్వారా అసలైన నివాళి అని పేర్కొన్నారు.



# పేద బ్రాహ్మణుల సంక్షేమానికి కృషి అధ్యక్షులు పాలకుర్తి శేషగిరిరావు

మేడిపల్లి (వాస్తవ తెలంగాణ) :మేడిపల్లి బ్రాహ్మణులు అన్ని రంగాల్లో అభివృద్ధి చెందాలని, వారి సంక్షేమానికే అభయాంజనేయ బ్రాహ్మణ సేవా సమితి నిరంతరం కృషి చేస్తుందని అభయాంజనేయ బ్రాహ్మణ సేవా సమితి అధ్యక్షులు పాలకుర్తి శేషగిరిరావు అన్నారు. గురువారం ఏ ఏ బి ఎస్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన కార్యవర్గ సమావేశంలో శేషగిరిరావు మాట్లాడుతూ బ్రాహ్మణులకు కుల ధ్రువీకరణ పత్రాలను, వారి వ్యాపార అభివృద్ధికి కోఆపరేటివ్ సొసైటీ ఏర్పాటు చేసి ఆర్థికంగా చేయూత అందిస్తుందని, ప్రతినెల మొదటివారం మహిళా సభ్యులు సమావేశమై పారాయణ కార్యక్రమం నిర్వహిస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి రేపాక రాంబాబు, ఉపాధ్యక్షులు అప్పలాచారి, భాస్కర్, బాలకృష్ణ, సురేందర్ శర్మ, ఆర్గనైజింగ్ సెక్రటరీ జితేందర్ రావు, ఏ వి ఎస్ ఎస్ శర్మ, ఎస్, రోహిణి లీగల్ అడ్వైజర్ గోపాలకృష్ణ, ఎగ్జిక్యూటివ్ మెంబర్స్ సత్యవతి సుబ్బలక్ష్మి, శేషమణి, తమ్మి రాజు తదితరులు పాల్గొన్నారు.



# పేద బ్రాహ్మణుల సంక్షేమానికి కృషి అధ్యక్షులు పాలకుర్తి శేషగిరిరావు

మేడిపల్లి (వాస్తవ తెలంగాణ) :మేడిపల్లి బ్రాహ్మణులు అన్ని రంగాల్లో అభివృద్ధి చెందాలని, వారి సంక్షేమానికే అభయాంజనేయ బ్రాహ్మణ సేవా సమితి నిరంతరం కృషి చేస్తుందని అభయాంజనేయ బ్రాహ్మణ సేవా సమితి అధ్యక్షులు పాలకుర్తి శేషగిరిరావు అన్నారు. గురువారం ఏ ఏ బి ఎస్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన కార్యవర్గ సమావేశంలో శేషగిరిరావు మాట్లాడుతూ బ్రాహ్మణులకు కుల ధ్రువీకరణ పత్రాలను, వారి వ్యాపార అభివృద్ధికి కోఆపరేటివ్ సొసైటీ ఏర్పాటు చేసి ఆర్థికంగా చేయూత అందిస్తుందని, ప్రతినెల మొదటివారం మహిళా సభ్యులు సమావేశమై పారాయణ కార్యక్రమం నిర్వహిస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి రేపాక రాంబాబు, ఉపాధ్యక్షులు అప్పలాచారి, భాస్కర్, బాలకృష్ణ, సురేందర్ శర్మ, ఆర్గనైజింగ్ సెక్రటరీ జితేందర్ రావు, ఏ వి ఎస్ ఎస్ శర్మ, ఎస్,



రోహిణి లీగల్ అడ్వైజర్ గోపాలకృష్ణ, ఎగ్జిక్యూటివ్ మెంబర్స్ సత్యవతి సుబ్బలక్ష్మి, శేషమణి, తమ్మి రాజు తదితరులు పాల్గొన్నారు.

## ఎస్.ఎఫ్.ఐ-తెలంగాణ రాష్ట్ర గర్ల్స్ కన్వేషన్ జయప్రదం చేయండి ఎస్.ఎఫ్.ఐ. జిల్లా అధ్యక్షులు

అడ్డగూడూరు (వాస్తవ తెలంగాణ): యాదాద్రి జిల్లా అడ్డగుడూర్ కస్తూర్భా పాఠశాలలో గురువారం భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో పాఠశాలను సందర్శించి కస్తూర్భా పాఠశాల ప్రహరిగొడ ఏర్పాటు చేయాలని ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు బుర్రు అనిల్ కుమార్ అన్నారు .విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలని కోరారు 10,11 తేదీల్లో నల్లగొండలో జరిగే రాష్ట్ర గర్ల్స్ కన్వేషన్ ను జయప్రదం చేయాలని కోరారు.ఈ సందర్భంగా బుర్రు అనిల్ కుమార్ మాట్లాడుతూ అడ్డగుడూర్ మండల పరిధిలో ఉన్నటువంటి కస్తూర్భా పాఠశాలకు కి గత ప్రభుత్వం లో అనేక సార్లు అధికారుల దృష్టికి తీసుకు పోయిన కూడా ప్రయోజనం లేకుండా పోయింది కనీసం ఈ ప్రభుత్వం అయిన పాఠశాలకు ప్రహరిగొడ నిర్మించాలి ప్రహరిగొడ లేక విద్యార్థులు ఆందోళన చెందాల్సిన అవసరం ఏర్పాటుడుతుంది అన్ని అన్నారు. అదే విధంగా విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించి విద్యార్థుల భవిష్యత్తు ప్రభుత్వము కృషి చేయాలని కోరారు అదే విధంగా విద్యార్థులకు మంచి నీటి సమస్యలను పరిష్కరించాలి కోరారు.ఈ కార్యక్రమంలో మండల నాయకులు పెరిక రాకేష్,చింటూ, ఆకాష్ తదితరులు పాల్గొన్నారు



# రాజకీయ సందిగ్ధంలో కేసీఆర్ ఫ్యామిలీ: జగ్గారెడ్డి

సంగారెడ్డి వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి టీ మాణిక్యం :బి ఆర్ ఎస్ పార్టీ ఎమ్మెల్యేలు చేజారి పోతారని మాజీ సీఎం కేసీఆర్ ఫ్యామిలీ రాజకీయ సందిధంలో పడ్డారని టీపీసీసీ ప్రెసిడెంట్ సంగారెడ్డి మాజీ ఎమ్మెల్యే జగ్గారెడ్డి. త్వరలో టిఆర్ఎస్ పార్టీకి చెందిన 20 మంది ఎమ్మెల్యేలు కాంగ్రెస్లో చేరుతారని జోష్యం చెప్పారు 9 ఏళ్ల పాలనలో సచివాలయానికి సీఎం కేసీఆర్ రాకుండా తన సొంత ఫామోజులోని ఉన్నారని తెలిపారు. తొమ్మిది సంవత్సరాల పాలలో ఇంట్లో కూర్చొని సర్కారులను నడపారని ఎద్దేవో చేశారు కేసీఆర్ హరీష్ రావులకు భయం పట్టుకుందన్నారు నిజమైన ధైర్యవంతులైతే ప్రజలలో తిరిగి ఎంపీ ఎలక్షన్లను దీటుగా ఎదుర్కోవాలని తెలియజేశారు.



## సంగారెడ్డి అర్థాకలితో చదువులు: దాతల కోసం ఎదురుచూపులు

సంగారెడ్డి వాసవి తెలంగాణ న్యూస్ ప్రతినిధి టీ మాణిక్యం :సంగారెడ్డి జిల్లా ప్రత్యేక తరగతులకు హాజరవుతున్న పదవ తరగతి విద్యార్థులు అర్థ ఆకలితోనే చదవలసి వస్తుంది. ఉదయం స్పెషల్ క్లాసులు హాజరవుతుండగా తిరిగి ఇంటికి చేరేసరికి రాత్రి అవుతుంది. మధ్యాహ్న భోజనం తప్ప బ్రేక్ ఫాస్ట్, స్నాక్స్ లేకపోవడంతో ఆకలితో ఇబ్బంది పడుతున్నారు విద్యార్థుల ఆకలి తీర్చేందుకు నిధుల కోసం ఏటా అడుక్కోవాల్సి వస్తుండటంతో ఉపాధ్యాయులు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. పైన ఉన్న అధికారులందరూ స్నాక్స్ ఇవ్వాలి అన్నం పెట్టాలి భోజనం పెట్టాలి కూరగాయలు పెట్టాలి అని చెప్తుంటారు కానీ వచ్చేవరకు నిధుల కోసం ఏటాడుకోవాల్సి వస్తుండడంతో అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు చేయడం సాధ్యం కావడం లేదు. పై అధికారులు పట్టించుకోని విద్యార్థులకు మంచి చదువు అందించాలని



కోరుచున్నారు.

## శ్రీరంగం ఫౌండేషన్ ఆధ్వర్యంలో పాఠశాల సిబ్బందికి ఆర్థిక సహాయం




కూకట్ పల్లి (వాస్తవ తెలంగాణ ) : కూకట్ పల్లి నియోజకవర్గం కేపీహెచ్ బి కాలనీ లోని భువన విజయం ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు మీనా రాజ కుమారి గతంలో ఇద్దరు ఉపాధ్యాయులకు మరియు పాఠశాలలోని తరగతి గదులు శుభ్రం చేసే వ్యక్తికి వేతనాన్ని ఇవ్వమని శ్రీరంగం ఫౌండేషన్ చైర్మన్ డా. సత్యం శ్రీరంగం ని కోరగా శ్రీరంగం ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఇచ్చిన మాట ప్రకారం జనవరి నెల వేతనాన్ని కూడా శ్రీరంగం ఫౌండేషన్ కో చైర్మన్ ఇందుమతి శ్రీరంగం చేతులమీదుగా పాఠశాలలో అందజేశారు . ఈ కార్యక్రమంలో శ్రీరంగం ఫౌండేషన్ సభ్యులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# మాజీ మంత్రి హరీశ్ రావు ను కలిసిన నాయకులు



మేడ్చల్ వస్తావా తెలంగాణ :మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీష్ రావు ను మేడ్చల్ మండల బిఆర్ఎస్ పార్టీ నాయకులు మర్యాద పూర్వకంగా కలిశారు. ఐటెక్ సిటీ లోని ఆయన నివాసంలో మేడ్చల్ మార్కెట్ కమిటీ చైర్మన్ భాస్కర్ యాదవ్, మేడ్చల్ మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు దయానంద్ యాదవ్ లు హరీష్ రావు ను కలిసిన కాసేపు ముచ్చటించారు. రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో పార్టీ నాయకులు, కార్యకర్తలు కలికట్టుక పనిచేసి బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థులను గెలిపించుకోవాలని హరీష్ రావు సూచించినట్లు బిఆర్ఎస్ నాయకులు తెలిపారు.

## ఫిబ్రవరి పదహారున జరిగే సమ్మెను విజయవంతం చేద్దాం! ఐ ఎఫ్ టీ యూ సమ్మె సన్నాహక సమావేశం లో ఐ ఎఫ్ టీ యూ జాతీయ ప్రధాన కార్యదర్శి కామ్రేడ్ టీ శ్రీనివాస్.



రామగుండం,వాస్తవ తెలంగాణ న్యూస్,పెద్దపల్లి జిల్లా,ఈనెల పదహారవ తేదీన తలపెట్టిన దేశవ్యాపిత సమ్మెను విజయవంతం చేసి ప్రధాని నరేంద్ర మోడీ మెడలు వంచదామని ఇఫ్ట్ జాతీయ ప్రధాన కార్యదర్శి టి శ్రీనివాస్ మండిపడ్డారు ఈ గురువారం మేరకు గోదావరిఖనిలో ని ఐఎఫ్టియు కార్యాలయంలో తెలంగాణ గోదావరిలోయ బొగ్గుగని కార్మిక సంఘం ఇఫ్ట్ రాష్ట్ర కమిటీ సమావేశాన్ని ఆ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఈ నరేష్ అధ్యక్షతన నిర్వహించారు.ఈ సందర్భంగా ఇఫ్ట్ జాతీయ ప్రధాన కార్యదర్శి టి శ్రీనివాస్ మాట్లాడుతూ నేడు దేశంలో కొనసాగుతున్న ప్రభుత్వం పెట్టుబడిదారులకు వంత పడుతోందని ఆయన దుయ్యబట్టారు. పేదల, బడుగు బలహీన వర్గాలైన కార్మిక వర్గం నడ్డి విరుస్తుందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. అంతకు ముందు జరిగిన ఈ రాష్ట్ర కమిటీ సమావేశానికి వివిధ ఏరియాలనుండి రాష్ట్ర కమిటీ సభ్యులు హాజరయ్యారు. పలు భవిష్యత్తు ఉద్యమాల ప్రణాళికలు రూపొందించుకొని నిర్ణయాలు తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ గోదావరి లోయ బోగ్గుగని కార్మిక సంఘం(ఇఫ్ట్ ) రాష్ట్ర నాయకులు తాళ్లపల్లి శ్రీనివాస్, గౌని నాగేశ్వరరావు ,సావిగామ మల్లేష్, ఎండి జాఫర్, పోతుల కిష్టయ్య, ఎం కొమరయ్య, పి మొండయ్య,ఐ సాంబయ్య, ఏ చంద్రయ్య,రవికుమార్,రాజన్న. తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రవ్యాప్తంగా ఆశా వర్కర్ల పై అక్రమ నిర్బంధానికి వ్యతిరేకంగా పోలీస్ స్టేషన్ ముందు ధర్నా

చింతలపూడి వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి : చాలా కాలం నుండి అపరిష్కృతంగా పరిష్కరించని ఆశ వర్కర్ల సమస్యల పరిష్కారానికై రాష్ట్రవ్యాప్తంగాఏపీ ఆశ వర్కర్స్ యూనియన్ సిఐటియు పిలుపుమేరకు చలో విజయవాడ ధర్నా కార్యక్రమానికి వెళ్లిన వెళుతున్న చింతలపూడి,టీ నర్సాపురం మండల ఆశా కార్యకర్తలను పోలీసుల అదుపులోకి తీసుకుని చింతలపూడి పోలీస్ స్టేషన్లో నిర్బంధించారు. ఈ విషయం తెలుసుకున్న చింతలపూడి మండలం సిఐటియు,సిపిఎం , అంగన్వాడి నాయకులు పోలీస్ స్టేషన్కు చేరుకొని ఆశా కార్యకర్తల డిమాండ్లకు మద్దతుగా పోలీస్ స్టేషన్ ఎదుట ధర్నా నిర్వహించారు. సి పిఎం పార్టీ మండల కన్వీనర్ రామిశెట్టి. సత్యనారాయణ మాట్లాడుతూ ఆశ వర్కర్ల న్యాయమైన డిమాండ్లకు సిపిఎం పార్టీ ఎల్లవేళలా వారికి అండగా ఉంటుందని అన్నారు. సిఐటియు మండల అధ్యక్షులు నత్త వెంకటేశ్వర రావు మాట్లాడుతూ ఆశా కార్యకర్తల డిమాండ్లు ప్రభుత్వం పట్టించుకోకుండా వారిపై దమన కాండను సాగించడం,మహిళల ని కూడా చూడకుండా రాత్రులు పోలీస్ స్టేషన్లలో నిర్బంధించడం ప్రభుత్వం మహిళల ఎడల ప్రవర్తించే విధానం బయటపడిందని ఆశ వర్కర్ల డిమాండ్లు తక్షణమే పరిష్కరించాలని అన్నారు. అంగన్వాడి వర్కర్స్ యూనియన్ ప్రాజెక్ట్




కార్యదర్శి మాట్లాడుతూ ఆశ కార్యకర్తల డిమాండ్లకు తమ యూనియన్ మద్దతు తెలియజేస్తుందని ఆశా ఉద్యమానికి తోడుగా అంగన్వాడీలు ఎల్లవేళలా ఉంటారని అన్నారు. చింతలపూడిమండల ఆశా వర్కర్స్ యూనియన్ నాయకురాలు బి. సరళ , టి .నర్సాపురం మండల ఆశా వర్కర్స్ యూనియన్ నాయకురాలు వనిత తదితరులు ధర్నా కార్యక్రమానికి నాయకత్వం వహించారు.

# ఆలూరు లోచేతివృత్తి విద్య అవగాహన కొరకు పరిశ్రమలను సందర్శించిన కేజీబీవీ విద్యార్థులు.

**వృత్తివిద్య తో పరిశ్రమల్లో ఉపాధి అవకాశాలు.**

ఆలూరు ఫిబ్రవరి 08 వాస్తవ తెలంగాణ న్యూస్:-ఆలూరు నియోజకవర్గ పరిధిలోనిహలహర్వి కేజీబీవీ పాఠశాల 9వ తరగతి, మరియు ఇంటర్ మొదటి సంవత్సరం విద్యార్థులును వృత్తి విద్య లో భాగంగా వృత్తివిద్య కోర్సు అప్పారెల్ ట్రేడ్ స్కిల్ డెవలప్మెంట్ కి సంబంధించి గురువారం రోజున ఆలూరు లోని టెక్స్ టైల్స్ పెద్ద పరిశ్రమల ద్వారా ఉపాధి అవకాశాలు ఇతర అంశాల పై అవగాహన కల్పించడానికి విద్యార్థులతోకలసి పరిశ్రమను సందర్శించి ఎంబ్రాయిడింగ్ వర్క్, జిగ్ జాగ్, మరియు హ్యాండ్ లూమ్ యూనిట్ ను పరిశీలించారు. ఇందులో ఒకేషనల్ ట్రైనర్ జి.సునిత ప్రిన్సిపల్ పద్మావతి తదితరులు పాల్గొన్నారు. విద్యతోపాటు వృత్తి విద్యలలో కూడా రాణించాలని వృత్తి విద్య యొక్క అవశ్యకతను తెలియజేశారు. అదేవిధంగా వారు మాట్లాడుతూ ప్రతి విద్యార్థి చేతి వృత్తి విద్య నే-ర్చుకుంటే తమ కాళ్ళపై తాము నిలబడి జీవించడమే కాకుండా ఈ కుటుంబానికి సహాయపడే విధంగా ఉంటుందని కావున ప్రతి ఒక్కరూ




ఈ చేతి వృత్తి విద్యను నేర్చుకొని సమాజానికి కుటుంబానికి సహాయ పడాలని వారు విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కేజీబీవీ పాఠశాల విద్యార్థునులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# ఎ. జె. సి. హెచ్.ఆర్.డబ్ల్యూ.ఎస్. పి. సి పెద్దపల్లి జిల్లా చైర్మన్ గా పుల్లూరి నర్సింగ రావు నియామకం

రామగుండం,వాస్తవ తెలంగాణ న్యూస్,పెద్దపల్లి జిల్లా,ఆమెన్ జస్టిస్ ఫర్ సిటిజెన్ హ్యూమన్ రైట్స్ అండ్ వరల్డ్ సోషల్ పీస్ కౌన్సిల్ పెద్దపల్లి జిల్లా చైర్మన్ గా పుల్లూరి నర్సింగ రావు ని జాతీయ చైర్మెన్ డా" ఉల్లెంగా నాగరాజు అధికారికంగా నియమించారు . ఈ సందర్భంగా డా " ఉల్లెంగా నాగరాజు మాట్లాడుతూ. ఈ మధ్య కాలంలో మానవ హక్కుల ఉల్లంఘనలు అడుగడుగునా జరుగుతున్నాయని అన్నారు. ప్రతి ఒక్కరూ భారత రాజ్యాంగం కల్పించిన హక్కులు, వాటి ఉపయోగాలు తెలుసుకోవాలన్నారు. కుల, మత, వర్గ, వర్ణ, రాజకీయ, లింగ వివక్ష లేకుండా భారత రాజ్యాంగంలోని ఆర్టికల్ 14 ప్రకారం అందరూ సమానులే అన్నారు. ఏ అధికారి కానీ, ప్రజా ప్రతినిధులు కానీ ప్రజల హక్కులకు భంగం కలిగించకుండా తమ విధులను సక్రమంగా నిర్వహించాలన్నారు. వ్రాత పూర్వకంగా తమకు ఎవరైనా పిర్యాదులు ఇస్తే వాటిని జాతీయ మానవ హక్కుల కమీషన్, ఢిల్లీలో కేసు ఫైల్ చేయడం జరుగుతుందన్నారు. భాధితులకు త్వరతగతిన న్యాయం జరిగేందుకు మానవ హక్కుల కమీషన్ దోహద పడుతుందని నాగరాజు తెలిపారు. నర్సింగ రావు మాట్లాడుతూ... తన మీద నమ్మకం ఉంచి ఇంతటి గొప్ప బాధ్యతలు అప్పగించిన జాతీయ ఛైర్మెన్ డా. ఉల్లెంగా నాగరాజు, తెలంగాణ స్టేట్ డైరెక్టర్ ఆకుల స్వామి కి కృతజ్ఞతలు



తెలుపుతున్నామన్నారు. భారత రాజ్యాంగానికి, సంస్థ నియమ, నిభందనలకు కట్టుబటి ప్రజలకు, భాధితులకు అండగా ఉండి, సమ సమాజ స్థాపనకు కృషి చేస్తానని హామీ ఇచ్చి ప్రమాణం చేశారు.

# ఆలూరు లోచేతివృత్తి విద్య అవగాహన కొరకు పరిశ్రమలను

**వృత్తివిద్య తో పరిశ్రమల్లో ఉపాధి అవకాశాలు.**

ఆలూరు ఫిబ్రవరి 08 వాస్తవ తెలంగాణ న్యూస్:-ఆలూరు నియోజకవర్గ పరిధిలోనిహలహర్వి కేజీబీవీ పాఠశాల 9వ తరగతి, మరియు ఇంటర్ మొదటి సంవత్సరం విద్యార్థులును వృత్తి విద్య లో భాగంగా వృత్తివిద్య కోర్సు అప్పారెల్ ట్రేడ్ స్కిల్ డెవలప్మెంట్ కి సంబంధించి గురువారం రోజున ఆలూరు లోని టెక్స్ టైల్స్ పెద్ద పరిశ్రమల ద్వారా ఉపాధి అవకాశాలు ఇతర అంశాల పై అవగాహన కల్పించడానికి విద్యార్థులతోకలసి పరిశ్రమను సందర్శించి ఎంబ్రాయిడింగ్ వర్క్, జిగ్ జాగ్, మరియు హ్యాండ్ లూమ్ యూనిట్ ను పరిశీలించారు. ఇందులో ఒకేషనల్ ట్రైనర్ జి.సునిత ప్రిన్సిపల్ పద్మావతి తదితరులు పాల్గొన్నారు. విద్యతోపాటు వృత్తి విద్యలలో కూడా రాణించాలని వృత్తి విద్య యొక్క అవశ్యకతను తెలియజేశారు. అదేవిధంగా వారు మాట్లాడుతూ ప్రతి విద్యార్థి చేతి వృత్తి విద్య నే-ర్చుకుంటే తమ కాళ్ళపై తాము నిలబడి జీవించడమే కాకుండా ఈ కుటుంబానికి సహాయపడే విధంగా ఉంటుందని కావున ప్రతి ఒక్కరూ ఈ చేతి వృత్తి విద్యను నేర్చుకొని సమాజానికి కుటుంబానికి సహాయ పడాలని వారు విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కేజీబీవీ పాఠశాల విద్యార్థునులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.





# ఉచిత యోగ శిక్షణను సద్వినియోగం చేసుకోండి





**-యోగా గురువు సరెడ్డి గారి బిక్షపతి రెడ్డి**

గుమ్మడిదల,వాస్తవ తెలంగాణ న్యూస్:ప్రతి ఒక్కరూ ఆరోగ్యమే మహాభాగ్యం కొరకు యోగ అభ్యాసం చేయాలని యోగ గురువు సరెడ్డి గారి బిక్షపతి రెడ్డి అన్నారు. ఏ ఎస్ విద్యావిహార్ ప్రైవేటు పా-ఠశాలలో 15 రోజుల నుండి ప్రతిరోజు యోగా శిక్షణ తరగతులు జరుగుతున్నాయని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని,ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని పిలుపునిచ్చారు. యోగా అనంతరం అమృత ఆహారం ఇస్తున్నామని పేర్కొన్నారు. ఈ శిక్షణ తరగతులు రకరకాల యోగ అభ్యసనాలు నేర్పడం జరుగుతుందని, బీపీ షుగర్ థైరాయిడ్, కొలెస్ట్రాల్, తదితర సమస్యలకు యోగ ద్వారా పరిష్కారం చేసుకోవచ్చని అన్నారు. ప్రతి ఒక్కరూ ఉచిత యోగా శిక్షణ కార్యక్రమాల్లో పాల్గొనాలని పిలుపునిచ్చారు. శిక్షణ తరగతులకు సహకరిస్తున్న పాఠశాల కరస్పాండెంట్ శ్రీనివాస్ రెడ్డికి ధన్యవాదాలు తెలిపారు

# ఆర్మూర్ లో బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తల విస్తృత స్థాయి సమావేశం

- ముఖ్య అతిథులుగా మాజీ మంత్రి జోగు రామన్న, మాజీ ఎమ్మెల్యే ఆశన్న గారి జీవన్ రెడ్డి

ఆర్మూర్, ఫిబ్రవరి 8 వాస్తవ తెలంగాణ న్యూస్ : బిజెపి, కాంగ్రెస్ లపై ఇక యుద్ధమేనని మాజీ మంత్రి జోగు రామన్న, మాజీ ఎమ్మెల్యే జీవన్ రెడ్డి అన్నారు. ఆర్మూరు పట్టణంలోని యం.ఆర్ గార్డెన్స్ లో గురువారం బిఆర్ఎస్ పార్టీ ఆర్మూర్ నియోజకవర్గ కార్యకర్తల విస్తృత స్థాయి సమావేశాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి వారు ముఖ్య అతిథులకు హాజరై మాట్లాడుతూ%ొ%. కాంగ్రెస్ బిజెపి పార్టీలకు బుద్ధి చెప్పే రోజులు దగ్గరలో ఉన్నాయన్నారు. ఓటుకు నోటు కేసులో దొరికిన దొంగ తెలంగాణ రాష్ట్రంకు ముఖ్య మంత్రి కావడం దౌర్భాగ్యం అన్నారు. ప్రధాని నరేంద్ర మోడీ చేతుల్లో తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి కీలుబొమ్మగా మారారన్నారు. పార్లమెంట్ ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని ప్రధాని మోడీ రాజకీయం చేస్తున్నారని వారు విమర్శించారు. సోనియా గాంధీ జన్మదినం రోజు రైతులకు రూ. రెండు లక్షల రుణమాఫీ చేస్తామని చెప్పి సీఎం రేవంత్ రెడ్డి మోసం చేశారన్నారు. పార్లమెంటు ఎన్నికల్లో బిఆర్ఎస్ అభ్యర్థుల విజయానికి



కృషి చేయాలని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ షేక్ మున్నా, కౌన్సిలర్ గంగ మోహన్ చక్రు, మండల అధ్యక్షుడు ఆలూర్ శ్రీనివాస్ రెడ్డి, నాయకులు మోత్కూరు లింగాగౌడ్, మాచ్చర్ల సాగర్, జనార్దన్ గౌడ్, సుంకరి రవి తదితరులు పాల్గొన్నారు.

# అక్రమంగా మూడు కోట్ల రేషన్ బియ్యం మింగేసిన ఆర్ఐ నాగేష్ అరెస్ట్

అక్రమాలు మూడు కోట్లు :వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి నవీన్ : మెదక్ జిల్లా తూప్రాన్ మున్సిపల్ పరిధిలో వెలుగులోకి ఆర్ఐ భాగోతం రేషన్ బియ్యం, సన్న బియ్యం, చక్కెర, పిడిఎస్ రైస్ , గన్ని బస్తాలను అక్రమంగా అమ్మకున్న ఆర్ ఐ నాగేష్ .స-ుమారు 3 కోట్ల కు పైగా అక్రమాలకు పాల్పడినట్లు మెదక్ జిల్లా సివిల్ సప్లై అధికారి డిఎం హరికృష్ణ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకున్న ఎస్ఐ శివానందం దర్యాప్తు సహకారంతో రిమాండ్ కు పంపించిన సీఐ అర్ కృష్ణ .. సిబ్బంది పాల్గొన్నరు.



# ఆర్మూర్ లో బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తల విస్తృత స్థాయి సమావేశం

**ముఖ్య అతిథులుగా మాజీ మంత్రి జోగు రామన్న, మాజీ ఎమ్మెల్యే ఆశన్న జీవన్ రెడ్డి**

ఆర్మూర్, ఫిబ్రవరి 8 వాస్తవ తెలంగాణ న్యూస్ : బిజెపి, కాంగ్రెస్ లపై ఇక యుద్ధమేనని మాజీ మంత్రి జోగు రామన్న, మాజీ ఎమ్మెల్యే జీవన్ రెడ్డి అన్నారు. ఆర్మూరు పట్టణంలోని యం.ఆర్ గార్డెన్స్ లో గురువారం బిఆర్ఎస్ పార్టీ ఆర్మూర్ నియోజకవర్గ కార్యకర్తల విస్తృత స్థాయి సమావేశాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి వారు ముఖ్య అతిథులకు హాజరై మాట్లాడుతూ%ొ%. కాంగ్రెస్ బిజెపి పార్టీలకు బుద్ధి చెప్పే రోజులు దగ్గరలో ఉన్నాయన్నారు. ఓటుకు నోటు కేసులో దొరికిన దొంగ తెలంగాణ రాష్ట్రంకు ముఖ్య మంత్రి కావడం దౌర్భాగ్యం అన్నారు. ప్రధాని నరేంద్ర మోడీ చేతుల్లో తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి కీలుబొమ్మగా మారారన్నారు. పార్లమెంట్ ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని ప్రధాని మోడీ రాజకీయం చేస్తున్నారని వారు విమర్శించారు. సోనియా గాంధీ జన్మదినం రోజు రైతులకు రూ. రెండు లక్షల రు-ణమాఫీ చేస్తామని చెప్పి సీఎం రేవంత్ రెడ్డి మోసం చేశారన్నారు. పార్లమెంటు ఎన్నికల్లో బిఆర్ఎస్ అభ్యర్థుల విజయానికి కృషి



చేయాలని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ షేక్ మున్నా, కౌన్సిలర్ గంగ మోహన్ చక్రు, మండల అధ్యక్షుడు ఆలూర్ శ్రీనివాస్ రెడ్డి, నాయకులు మోత్కూరు లింగాగౌడ్, మాచ్చర్ల సాగర్, జనార్దన్ గౌడ్, సుంకరి రవి తదితరులు పాల్గొన్నారు.

# సీఎం రేవంత్ రెడ్డి ను కలిసిన టీపీసీసీ సీనియర్ ఉపాధ్యక్షులు మాజీ ఎంపీ సురేష్ షెట్కార్



సంగారెడ్డి జిల్లా చీఫ్ బ్యూరో రిపోర్టర్ ఫిబ్రవరి 08 వాస్తవ తెలంగాణ న్యూస్:సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్ ప్రాంతానికి చెందిన టీపీసీసీ సీనియర్ ఉపాధ్యక్షులు మాజీ ఎంపీ సురేష్ షెట్కార్ గురువారం తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వారికి మర్యాదపూర్వకంగా కలిసిన ఖేఢ్ అభివృద్ధి గురించి పలు విషయాలు వివరించడం జరిగింది.

# నేడు బోరంచ గ్రామంలో మాఘ అమావాస్య నది పుణ్యస్నానాలు శ్రీ సంగమేశ్వర దేవాలయం

సంగారెడ్డి జిల్లా చీఫ్ బ్యూరో రిపోర్టర్ ఫిబ్రవరి 08 వాస్తవ తెలంగాణ న్యూస్ :సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్ నియోజకవర్గంలో మానూర్ మండలం పరిధిలో బోరంచ గ్రామంలో మంజీర నది ఒడ్డున అతి పూరితమైన ప్రసిద్ధి చెందిన శ్రీ సంగమేశ్వర దేవాలయం నందు మాఘ అమావాస్య పుణ్యస్నానాలు 09-02-2024 శుక్రవారం నిర్వహించినట్లు దేవాలయం నిర్వాహకులు గురువారం రాత్రి ఖేఢ్ ప్రాంతీయ చుట్టూ ప్రక్కన ఉన్న గ్రామాల భజన కళాకారులు, వివిధ గ్రామాలకు చెందిన గ్రామ పెద్దలు గ్రామస్తులు యువత యువకులు ఈ రోజు రాత్రి నుండి రేపు ఉదయం వరకు భజన కార్యక్రమం ఉ ంటుంది అని పేర్కొన్నారు.అనంతరం ఆలయం నిర్వాహకులు మాట్లాడుతూ....ఈ దేవస్థానం మంజీర నది ఒడ్డున వెలసింది ఈ నది ఉత్తర నుండి దక్షిణము ప్రవహిస్తుంది మాఘ అమావాస్య పుణ్యస్నానాలు ఆచరించి సంగమేశ్వర దేవాలయం మంజీర నదిలో స్నానాలు అచరించిచో భక్తులకు శుభము కలుగును కావున ఇట్టి కార్యక్రమానికి బోరంచ గ్రామ చుట్టుపక్కల గ్రామాలతో పాటు ఖేఢ్ ప్రాంతం చుట్టూ ప్రక్కన ప్రజలు వివిధ గ్రామాలకు చెందిన గ్రామ




పెద్దలు గ్రామస్తులు యువత యువకులు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని బోరంచ గ్రామ పెద్దలు గ్రామ-స్తులు ఆలయం నిర్వాహకులు పిలుపునిచ్చారు.అనంతరం అన్నదాన కార్యక్రమం కూడా ఉంటుంది అని సూచించారు.

# గృహజ్యోతి పథకం సద్వినియోగం చేసుకోండి

**- రామన్నపేట వై ఎస్ ఎంపీపీ నాగటి ఉపేందర్**

రామన్నపేట - వాస్తవ తెలంగాణ న్యూస్ : తెలంగాణ ప్రభుత్వం ప్రవేశ పెట్టిన గృహజ్యోతి పథకం కింద 200 యూనిట్ల ఉచిత విద్యుత్ సరఫరాకు సంబంధించి నీర్నెముల గ్రామంలో దర ఖాస్తులలు స్వీకరిస్తున్నారని నాగటి ఉపేందర్ తెలిపారు. అదే విధంగా మండలంలో వున్నా అన్ని గ్రామాల్లో దర ఖాస్తులలు స్వీకరిస్తున్నారని అని అన్నారు.200 యూనిట్లకు లోబడి వినియోగించే అర్హులైన వినియోగదారులు రేషన్ కార్డు, ఆధార్ కార్డు, విద్యుత్ బిల్లుల జీరాక్స్ కాపీలను విద్యుత్ బిల్లుల వసూలు కార్యాలయంలో అందజేయాలని ఆయన కోరారు. ఆయా గ్రామ పంచాయతీల్లోనూ విద్యుత్ బిల్లుల



వసూలు కేంద్రాల్లో రేషన్, ఆధార్ కార్డులు, విద్యుత్ బిల్లుల జీరాక్స్ కాపీలను అందజేయాలని ఆయన కోరారు.

# ప్రెస్ క్లబ్ అధ్యక్షునిగా శంకర్ గౌడ్

**ఏకగ్రీవంగా రెండోవసరి ఎన్నిక**

సంగారెడ్డి జిల్లా చీఫ్ బ్యూరో రిపోర్టర్ ఫిబ్రవరి 08 వాస్తవ తెలంగాణ న్యూస్సం :గారెడ్డి జిల్లా ఆందోల్ నియోజకవర్గంలో రేగోడ్ మండల ప్రెస్ క్లబ్ నూతన కార్యవర్గాన్ని సభ్యులందరూ కలిసి బుధవారం ఎన్నికలు నిర్వహించారు. సభ్యులందరి ఆమోదం మేరకు ఏకగ్రీవంగా రెండవసారి ప్రెస్ క్లబ్ అధ్యక్షునిగా శంకర్ గౌడ్ ను ఎన్నుకున్నారు. గౌరవ ఆధ్యక్షులు గా విట్టల్ రావు, ఉప అధ్యక్షులు చంద్ర మోహన్,షఫీ ప్రధానకార్యదర్శిగా సుభాష్, సమాచార కార్యదర్శిగా పూర్ణచందర్, కోశాధికారిగా ముబీన్ , ప్రచార కార్యదర్శి ప్రసాద్, సహాయ కార్యదర్శులుగా నాగభూషణం, ఎం బ్రహ్మాచారి.లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అనంతరం ప్రెస్ క్లబ్ అధ్యక్షులు శంకర్ గౌడ్ మాట్లాడుతూ నాపై నమ్మకంతో రెండవసారి రేగోడ్ మండల ప్రెస్ క్లబ్ అధ్యక్షునిగా ఏకగ్రీవంగా ఎన్నుకున్న ప్రెస్ మిత్రులందరికి కృతజ్ఞతలు తెలుపుతున్నామన్నారు. అదేవిధంగా జర్నలిస్టుల సమస్యలపై నిరంతరం కృషి చేస్తానని ప్రతి ఒక్కరికి అందుబాటులో ఉండి కష్టసుఖాల్లో పాలుపంచుకుంటానని అన్నారు. గత కొన్ని సంవత్సరాలుగా విలేకరుల గా పనిచేస్తూ ఇంటి స్థలాలు, ఆరోగ్య భీమా, పిల్లల చదులకొరకై ఉద్యమిస్తామని అన్నారు. కరోన సమ-యంలో కూడా సేవ కార్యక్రమలు, ఉచిత ఆరోగ్య శిబిరాలు, విద్యార్థులకు ఎక్సమ్ పాడ్స్, నోటు బుక్స్ పంపిణీ తదితరుల కార్యక్రమలు చేసినట్లుగా గుర్తు చేసారు. జర్నలిస్టుల హక్కుల సాధన





కోసం పోరాటం చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ సభ్యులు సంతోష్ సాక్షి, షఫీ, ముబీన్, బీ. శంకర్, పాల్గొన్నారు.

# గృహజ్యోతి పథకం సద్వినియోగం చేసుకోండి

**- రామన్నపేట వై ఎస్ ఎంపీపీ నాగటి ఉపేందర్**

రామన్నపేట - వాస్తవ తెలంగాణ న్యూస్ : తెలంగాణ ప్రభుత్వం ప్రవేశ పెట్టిన గృహజ్యోతి పథకం కింద 200 యూనిట్ల ఉచిత విద్యుత్ సరఫరాకు సంబంధించి నీర్నెముల గ్రామంలో దర ఖాస్తులలు స్వీకరిస్తున్నారని నాగటి ఉపేందర్ తెలిపారు. అదే విధంగా మండలంలో వున్నా అన్ని గ్రామాల్లో దర ఖాస్తులలు స్వీకరిస్తున్నారని అని అన్నారు.200 యూనిట్లకు లోబడి వినియోగించే అర్హులైన వినియోగదారులు రేషన్ కార్డు, ఆధార్ కార్డు, విద్యుత్ బిల్లుల జీరాక్స్ కాపీలను విద్యుత్ బిల్లుల వసూలు కార్యాలయంలో అందజేయాలని ఆయన కోరారు. ఆయా గ్రామ పంచాయతీల్లోనూ విద్యుత్ బిల్లుల వసూలు కేంద్రాల్లో రేషన్, ఆధార్ కార్డులు, విద్యుత్ బిల్లుల జీరాక్స్ కాపీలను అందజేయాలని ఆయన కోరారు.




# పెన్షనర్లు, ఉద్యోగులు కలిసి ,ఐక్య ఉద్యమాలు చేయాలి

రామన్నపేట - వాస్తవ తెలంగాణ న్యూస్ :ఐక్యత ,పోరాటం, సామాజిక భాద్యత లతో టాప్రా పనిచేస్తుందని తెలంగాణ ఆల్ పెన్షనర్స్ అండ్ రిటైర్డ్ పర్సన్స్ అసోసియేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పాలకుర్తి కృష్ణమూర్తి అన్నారు. గురువారం జిల్లా కేంద్రంలోని వెటర్నరీ భవన్ లో జరిగిన టాప్రా జనరల్ బాడీ సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. అరవై సంవత్సరాలు దాటిన ప్రతి ఒక్కరికీ పెన్షన్ సౌకర్యం ఉ ండాలని ఆయన డిమాండ్ చేశారు. ప్రపంచ వ్యాప్తంగా పెన్షన్ సౌకర్యం తొలగించుటకు ప్రయత్నాలు జరుగుతున్నాయని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. దేశంలో నరేంద్రమోడీ హటావో నినాదం బలపడుతుందని, దానిని అమలు చేసేందుకు మనమంతా కృషి చేయాలని కోరారు. సమస్యల పరిష్కారం కోసం సర్వీసుల్లో ఉ న్నవారు, పెన్షనర్లు కలిసి కట్టుగా ఉద్యమాలు చేయాలని ఆయన పిలుపునిచ్చారు. మరో ముఖ్య అతిథిగా విచ్చేసిన సీనియర్ జర్నలిస్టు సామ మల్లారెడ్డి మాట్లాడుతూ పాలకులు అవలంభిస్తున్న నూతన ఆర్థిక విధానాల వల్ల రిటైర్డ్ పర్సన్స్ ల హక్కులకు భంగం కలుగుతుందని ఆయన అన్నారు. రూపాయి విలువ తగ్గించడంతో ప్రజలందరూ సంక్షోభం లో పడిపోయరని, స్వాతంత్రం వచ్చిన నాటికి, నేటికి పేదరికం పెరిగిపోయిందని ఆయన అన్నారు. కానీ బడా పారిశ్రామికవేత్తలైన ఆదాని, అంబానీల ఆస్తులు మాత్రం అనేక రెట్లు పెరిగాయని ఆయన అన్నారు. టాప్రా జిల్లా అధ్యక్షులు కడారు రమేష్ బాబు అద్యక్షతన జరిగిన ఈ సమావేశంలో రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు డాక్టర్ ఎల్.అరుణ మాట్లాడుతూ అన్ని జిల్లా కేంద్రాల్లో మార్చి 8 న జరిగే "మహిళా దినోత్సవం" ను ఘనంగా జరుపాలని కోరారు. ఈ సమావేశంలో టాప్రా జిల్లా ప్రధాన కార్యదర్శి బొమ్మ



కంటి బాలరాజు గత ఏడాది నివేదికను సమర్పించారు. ఈ సమావేశంలో రాష్ట్ర కమిటీ సభ్యులు జిట్టా భాస్కర్ రెడ్డి, జిల్లా గౌరవాధ్యక్షులు అంజయ్య, ఉపాధ్యక్షులు మాటూరి బాలేశ్వర్, నాయకులు ఎస్కే లతీఫ్, శకుంతల, బుగ్గయ్య, మదిర మల్లేశం, పోలి శంకర్ రెడ్డి, జగన్, మొయినుద్దీన్, తదితరులు పాల్గొన్నారు. అనంతరం రాష్ట్ర కార్యాలయం నిర్మాణానికి జిల్లా కమిటీ పక్షాన ఆర్థిక సహాయం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కి అందజేశారు.

# బాధిత కుటుంబాన్ని పరామర్శించిన మాజీ

**ఉమ్మడి మెదక్ జిల్లా మాజీ ప్రణాళిక సంఘము సభ్యులు**

సంగారెడ్డి జిల్లా చీఫ్ బ్యూరో రిపోర్టర్ ఫిబ్రవరి 08 వాస్తవ తెలంగాణ న్యూస్ :సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్ నియోజకవర్గంలో నారాయ-ణఖేడ్ మున్సిపల్ మంగల్ పేట్ కి చెందిన మాజీ వార్డ్ మెంబెర్ రాములు కుమారుడు పండు గత రెండు రోజుల క్రితం అనారోగ్యంతో మరణించిన విషయం తెలుసుకున్న ఉమ్మడి మెదక్ జిల్లా మాజీ ప్రణాళిక సంఘము సభ్యులు నగేష్ షేట్కార్ గురువారం వెల్లి రాములు కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో బాలయ్య, భూమన్న, ఎంపీటీసీ పండరినాథ్, కొండల్ రెడ్డి తదితరులు ఉన్నారు.



# ప్రభుత్వ పాఠశాల ఎస్ ఎస్ సి విద్యార్థులకు స్నాక్స్ అందిస్తున్న జలంధర్



ఆర్మూర్ ఫిబ్రవరి 08, వాస్తవ తెలంగాణ న్యూస్ :నిజామాబాద్ జిల్లాలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల చింతలూర్ లో 10 వ తరగతి చదువుతున్న విద్యార్థులకు సాయంత్రం ప్రత్యేక తరగతులు నిర్వహిస్తున్నందునా విద్యార్థులూ అలసిపోకుండా విద్యార్థులకు ప్రతిరోజూ సాయంత్రం పౌష్టిక ఆహారాన్ని స్నాక్ ( అల్పాహారం ) గా అందించడానికి చింతలూర్ గ్రామ తాజా మాజీ ఉపసర్పంచ్ బ్రహ్మనపల్లి జలంధర్ ముందుకు వచ్చారు. గురువారము తన చేతుల మీదుగా విద్యార్థులకు అల్పాహారం అందజేశారు . ఈ సందర్భంగా జలంధర్ ని పాఠశాల ప్రధానోపాధ్యాయులు లచ్చన్న, ఉపాధ్యాయ బృందం ప్రత్యేకంగా అభినందించారు . ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు పిటిఆర్టియు టి ఎస్ రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు గంట అశోక్, నర్సయ్య, రాజేందర్, ,బాలకృష్ణ ప్రసాద్, గంగారాం,జయలక్ష్మి, రమాదేవి లు విద్యార్థులూ పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాల ఎస్ ఎస్ సి విద్యార్థులకు స్నాక్స్ అందిస్తున్న జలంధర్

ఆర్మూర్ ఫిబ్రవరి 08, వాస్తవ తెలంగాణ న్యూస్ :నిజామాబాద్ జిల్లాలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల చింతలూర్ లో 10 వ తరగతి చదువుతున్న విద్యార్థులకు సాయంత్రం ప్రత్యేక తరగతులు నిర్వహిస్తున్నందునా విద్యార్థులూ అలసిపోకుండా విద్యార్థులకు ప్రతిరోజూ సాయంత్రం పౌష్టిక ఆహారాన్ని స్నాక్ ( అల్పాహారం ) గా అందించడానికి చింతలూర్ గ్రామ తాజా మాజీ ఉపసర్పంచ్ బ్రహ్మనపల్లి జలంధర్ ముందుకు వచ్చారు. గురువారము తన చేతుల మీదుగా విద్యార్థులకు అల్పాహారం అందజేశారు . ఈ సందర్భంగా జలంధర్ ని పాఠశాల ప్రధానోపాధ్యాయులు లచ్చన్న, ఉపాధ్యాయ బృందం ప్రత్యేకంగా అభినందించారు . ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు పిటిఆర్టియు టి ఎస్ రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు గంట అశోక్, నర్సయ్య, రాజేందర్, ,బాలకృష్ణ ప్రసాద్, గంగారాం,జయలక్ష్మి, రమాదేవి లు విద్యార్థులూ



పాల్గొన్నారు.

# ఇచ్చిన మాట నిలబెట్టుకున్న కాంగ్రెస్ ప్రభుత్వం

**గృహజ్యోతి పథకం కింద 200 యూనిట్ల ఉచిత విద్యుత్ అమలు**
**కూనూరు సాయి కుమార్ గౌడ్**

రామన్నపేట - వాస్తవ తెలంగాణ న్యూస్ :కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన మాట నిలబెట్టుకున్నదని, రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీలలో ఆరు గ్యారెంటీల అమల్లో భాగంగా గృహ జ్యోతి పథకం కింద 200 యూనిట్ల ఉచిత విద్యుత్ అమలు చేయడం జరుగుతుందని, నకిరేకల్ నియోజకవర్గ ప్రజలు విద్యుత్ సిబ్బందికి సహకరించాలని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కునూరు సాయి కుమార్ గౌడ్ పిలుపునిచ్చారు. అర్హులైన ప్రతి ఒక్కరూ ఈ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. విద్యుత్తు అధికారులే నేరుగా లబ్దిదారుల ఇంటికి వచ్చి ఆధార్ కార్డు, రేషన్ కార్డు జిరాక్స్ పత్రాలను సేకరిస్తారని తెలిపారు.



# పెన్షనర్లు, ఉద్యోగులు కలిసి ,ఐక్య ఉద్యమాలు చేయాలి

రామన్నపేట - వాస్తవ తెలంగాణ న్యూస్ :ఐక్యత ,పోరాటం, సామాజిక భాద్యత లతో టాప్రా పనిచేస్తుందని తెలంగాణ ఆల్ పెన్షనర్స్ అండ్ రిటైర్డ్ పర్సన్స్ అసోసియేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పాలకుర్తి కృష్ణమూర్తి అన్నారు. గురువారం జిల్లా కేంద్రంలోని వెటర్నరీ భవన్ లో జరిగిన టాప్రా జనరల్ బాడీ సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. అరవై సంవత్సరాలు దాటిన ప్రతి ఒక్కరికీ పెన్షన్ సౌకర్యం ఉండాలని ఆయన డిమాండ్ చేశారు. ప్రపంచ వ్యాప్తంగా పెన్షన్ సౌకర్యం తొలగించుటకు ప్రయత్నాలు జరుగుతున్నాయని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. దేశంలో నరేంద్రమోడీ హటావో నినాదం బలపడుతుందని, దానిని అమలు చేసేందుకు మనమంతా కృషి చేయాలని కోరారు. సమస్యల పరిష్కారం కోసం సర్వీసుల్లో ఉన్నవారు, పెన్షనర్లు కలిసి కట్టుగా ఉ ద్యమాలు చేయాలని ఆయన పిలుపునిచ్చారు. మరో ముఖ్య అతిథిగా విచ్చేసిన సీనియర్ జర్నలిస్టు సామ మల్లారెడ్డి మాట్లాడుతూ పాలకులు అవలంభిస్తున్న నూతన ఆర్థిక విధానాల వల్ల రిటైర్డ్ పర్సన్స్ ల హక్కులకు భంగం కలుగుతుందని ఆయన అన్నారు. రూపాయి విలువ తగ్గించడంతో ప్రజలందరూ సంక్షోభం లో పడిపోయరని, స్వాతంత్రం వచ్చిన నాటికి, నేటికి పేదరికం పెరిగిపోయిందని ఆయన అన్నారు. కానీ బడా పారిశ్రామికవేత్తలైన ఆదాని, అంబానీల



ఆస్తులు మాత్రం అనేక రెట్లు పెరిగాయని ఆయన అన్నారు. టాప్రా జిల్లా అధ్యక్షులు కడారు రమేష్ బాబు అద్యక్షతన జరిగిన ఈ సమావేశంలో రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు డాక్టర్ ఎల్.అరుణ మాట్లాడుతూ అన్ని జిల్లా కేంద్రాల్లో మార్చి 8 న జరిగే "మహిళా దినోత్సవం" ను ఘనంగా జరుపాలని కోరారు. ఈ సమావేశంలో టాప్రా జిల్లా ప్రధాన కార్యదర్శి బొమ్మ కంటి బాలరాజు గత ఏడాది నివేదికను సమర్పించారు. ఈ సమావేశంలో రాష్ట్ర కమిటీ సభ్యులు జిట్టా భాస్కర్ రెడ్డి, జిల్లా గౌరవాధ్యక్షులు అంజయ్య, ఉపాధ్యక్షులు మాటూరి బాలేశ్వర్, నాయకులు ఎస్కే లతీఫ్, శకుంతల, బుగ్గయ్య, మదిర మల్లేశం, పోలి శంకర్ రెడ్డి, జగన్, మొయినుద్దీన్, తదితరులు పాల్గొన్నారు. అనంతరం రాష్ట్ర కార్యాలయం నిర్మాణానికి జిల్లా కమిటీ పక్షాన ఆర్థిక సహాయం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కి అందజేశారు.

# టిఆర్ఎస్ పార్టీ నాయకుడు ఇంటూరు శేఖర్ రిమాండ్

కూసుమంచి వాస్తవ తెలంగాణ ఫిబ్రవరి 8 : ఇంటూరి శేఖర్ రిమాండ్ ఖమ్మం లీగల్, మనమే సాక్ష్యం కూసుమంచి మండలం , గోపాలరావు పేటకు చెందిన బి.ఆర్.ఎస్ నాయకుడు డి సి సి బి డైరెక్టర్ ఇంటూరి శేఖర్ రావు ను కూసుమంచి పోలీసులు నమోదు చేసిన కేసులో ఖమ్మం ప్రత్యేక సంచార న్యాయస్థానం న్యాయమూర్తి బి.రజనీ ఏదుట హాజరపరచగా న్యాయమూర్తి 14 రోజుల పాటు రిమాండ్ విధించారు. నిందితుల వివరాలు ఇంటూరి శేఖర్ రావు , డిసిసిబి డైరెక్టర్ గోపాలరావు పేట , చిన్నా వెంకన్న ఆలయ చైర్మన్ , జీళ్ళ చెరువు ,కొండా వెంకన్న ఆలయ ట్రస్టి జీళ్ళ చెరువు , చింతలపాటి రామకృష్ణ , ఆలయ ట్రస్టి , జీళ్ళ చెరువు , విరిని రిమాండ్ కు తరలించారు.కేసు పూర్వపరాలు 2024 జనవరి 27 న కొంతమంది గుర్రు తెలియని వ్యక్తులు దేవుడి శ్రీశ్రీ సీతారామా చంద్ర స్వామి ఆలయ భూములలో అక్రమ పద్దతిలో మట్టిని దొంగతనంగా తరిలించారు. దీని పైన ఆలయ అధికారి పిర్యాది మేరకు పోలీసులు సెక్షన్ 120 బి , 409 , 420, 457,379 ఐపిసి సెక్షన్ 3,4 ఆఫ్ పిడిపిపి యాక్ట్ ప్రకారం పోలీసులు నిందితులను అరెస్ట్ చేసి రిమాండ్ కు తరలించారు. పోలీసులు నిందితులను జిల్లా జైలు కు తరలించారు.

Editor, printer, published Owned by CHINTHALA RAMAKRISHNA Gummadidala ,(M&V) SANGAREDDY DIST TELANGANA State 502313 ph: 8499902850/ RNI NO:TEL TEL02028